

విద్యార్థులకు సూచనలు చేస్తున్న న్యాయమూర్తి ప్రియాంక

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● న్యాయమూర్తి ప్రియాంక

హైదర్‌నగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ప్రియాంక విద్యార్థులకు సూచించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును న్యాయవాది వీరమల్ల కేశవరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి ప్రియాంక మాదకద్రవ్యాలు నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విద్యార్థి దశనుంచే క్రమశిక్షణ కలిగిన జీవితం అలవర్చుకోవాలని, ఆ విధంగా ఉన్నప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని అన్నారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు నటరాజ్, అనిల్, శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు రాధ, పద్మజ, ఎస్ఐ అప్పారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

● ప్రిన్సిపాల్ వెంకటయ్య


విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటయ్య

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రిన్సిపాల్ వెంకటయ్య అన్నారు. కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. బోధనలో రాజీపడమని, ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే సంబంధిత లెక్చరర్స్‌తో నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి కుప్పలు తొలగించండి

● ఓబీసీ చైర్మన్ శ్రవణ్‌కుమార్


డీసీకి వినతిపత్రం అందజేస్తున్న ఓబీసీ చైర్మన్ శ్రవణ్‌కుమార్

కూకట్‌పల్లి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మూసాపేట ప్రధాన రోడ్డు ఇందిరాగాంధీ బొమ్మ ఎదురుగా ఉన్న మట్టి కుప్పలు, వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఓబీసీ చైర్మన్ తూము శ్రవణ్ కుమార్ అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం మూసాపేట డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన అధికారి వీలైనంత త్వరలో వాటిని తొలగిస్తామని హామీనిచ్చినట్టు శ్రవణ్‌కుమార్ తెలిపారు.


ట్రాఫిక్ అడిషనల్ సూపరింటెండెంట్ వీరన్నకు వినతిపత్రం అందజేస్తున్న బాలాజీనగర్ డివిజన్ వాసులు

ట్రావెల్స్ బస్సులను నిలువరించండి

● బాలాజీనగర్ డివిజన్ వాసులు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రాంతంలో కమర్షియల్ వాహనాలు, ట్రావెల్స్ బస్సులు సమయపాలన లేకుండా తిరుగుతున్నాయని, వాటిని నిలువరించండని బాలాజీనగర్ వాసులు పోలీసు అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం బాలాజీనగర్‌కు చెందిన పలువురు ట్రాఫిక్ అడిషనల్ సూపరింటెండెంట్ వీరన్నకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ట్రావెల్స్ బస్సులను రోడ్డు మీదనే నిలపడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమయ వేళలు పాటించకుండా రోడ్ల మీదకు వస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. వచ్చే నెల 5న ట్రావెల్ బస్సుల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేస్తానని ఏసీపీ హామీనిచ్చినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరిసురేష్, నిమ్మగడ్డ అరూప్, కోటేశ్వరరావు, మొరంపూడి నవీన్, వీరబాబు, కిషోర్, శివ, సుబ్బారావు, చంద్ర, భాస్కర్, నాని తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

మియాపూర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): వామపక్షాల ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మియాపూర్‌లో సమ్మెకు సంబంధించిన అంశాలపై మున్సిపల్ కార్మికులకు అవగాహన కల్పించారు అనంతరం ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణకై జూలై 9న దేశవ్యాప్త సమ్మె చేస్తున్నామని, కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన కార్పొరేటర్




హైదరాబాద్ కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన దాసరి హరిచందనను భారతీనగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో డివిజన్‌కి అందించిన సహకారం, కేటాయించిన నిధులు, చేపట్టిన పనుల వల్ల జరిగిన అభివృద్ధికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణ అభివృద్ధిలో చూపిన చొరవను అభినందించారు.

- భెల్‌కాలనీ, ఆంధ్రజ్యోతి

ట్రాఫిక్ వలయం.. నిత్య నరకం

కైత్లాపూర్ ఆర్వోబీపై పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ

● అలంకారప్రాయంగా మారిన సిగ్నల్స్
● పట్టించుకోని అధికారులు
● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



కైత్లాపూర్ ఆర్వోబీపై ట్రాఫిక్ రద్దీ

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కైత్లాపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ)పై ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. ఐటీ కారిడార్‌కు వెళ్లే వారికి ట్రాఫిక్ సమస్యను తగ్గించాలని కైత్లాపూర్ వద్ద ఆర్వోబీని నిర్మించారు. మూడేళ్ల క్రితం అప్పటి మంత్రి కేటీఆర్ కైత్లాపూర్ ఆర్వోబీని ప్రారంభించారు. రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీతో అక్కడి ఫ్లైఓవర్‌పైనా ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తుతోంది. కైత్లాపూర్ ఆర్వోబీకి వెళ్లే ముందు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయగా.. కేవలం నెల రోజుల్లోనే వాటిని మూసివేశారు. దీంతో ఆ ప్రాంతంలో రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందులకు తప్పడం లేదు.

కొద్ది రోజుల్లోనే ట్రాఫిక్ రద్దీ..

కైత్లాపూర్ ఆర్వోబీని ప్రారంభించిన తర్వాత పెద్దగా ట్రాఫిక్ రద్దీ లేకపోవడంతో పోలీసులు సిగ్నల్స్ తొలగించి యూటర్న్ ఏర్పాటు చేశారు. మూసాపేట, కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల నుంచి ఐటీ కారిడార్, జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్ పరిసర ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారు ఇదే మార్గాన్ని ఎంచుకున్నారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ పరిసర ప్రాంతాలతో పాటు గాజులరామారం, జగద్గిరిగుట్ట, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులకు సైతం ఈ మార్గం అనుకూలంగా ఉంది. దీంతో కొద్ది రోజుల్లోనే ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. పొరపాటున ఏదైనా వాహనం ఆర్వోబీపై నిలిచిపోతే దాని వెనుక పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవాల్సిన పరిస్థితి ఉంది. 2-3 నిమిషాల్లో ఫ్లైఓవర్ దిగాల్సిన వాహనాలకు 30-45 నిమిషాల సమయం పడుతోంది. దీనికి తోడు సిగ్నల్స్ లేకపోవడంతో చౌరస్తాలో ట్రాఫిక్, రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. భారీ వాహనాలు వచ్చినప్పుడు మరింత ట్రాఫిక్ జామ్ అవుతోంది.

టూవీలర్స్‌తో నిండిపోతున్న ఫుట్‌పాత్‌లు..

మూసాపేట్ వైపు నుంచి కేపీహెచ్‌బీ వైపు వచ్చే వాహనాలను నిలువరించే పరిస్థితి లేదు. దీంతో ఆర్వోబీపై నుంచి కేపీహెచ్‌బీ, మూసాపేట్‌వైపు వెళ్లే వాహనాలన్నీ లెఫ్ట్ వైపు చేరుకోవడంతో అక్కడ నుంచి బయటపడడం మరింత ఇబ్బందిగా మారింది. అదేవిధంగా కేపీహెచ్‌బీ 15వ ఫేజ్‌లోని గల్లీల నుంచి కార్లు, బైక్‌లు మెయిన్‌రోడ్డుకు వచ్చేందుకు ఉన్న అన్ని మార్గాలు ఉదయం, సాయంత్రం సమయాల్లో రద్దీగా మారుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో నివసించే వారు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. రద్దీ వల్ల ఫుత్‌పాత్‌లు సైతం టూవీలర్స్‌తో నిండిపోతున్నాయి. దీంతో పాదాచారులు ఆ ప్రాంతంలో నడవడం ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కైత్లాపూర్ ఆర్వోబీ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రారంభించాలని వాహనదారులు కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులను కోరుతున్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటాం

సిగ్నల్స్ ఆన్ చేయడం వల్ల రెండు వైపులా వాహనాలు నిలిచిపోతున్నాయి. యూటర్న్‌ల వల్ల సాఫీగా వెళ్తున్నాయి. అయితే వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం పరిగణలోకి తీసుకుంటాం. సిగ్నల్స్ ఓపెన్ చేసి చూస్తాం. ఏది అనుకూలంగా ఉంటే దాన్ని వినియోగించే ప్రయత్నం చేస్తాం. నిత్యం ఎస్ఐ పర్యవేక్షణలో ట్రాఫిక్ కంట్రోల్‌కు చర్యలు తీసుకుంటున్నాం.

- ముత్తుయాదవ్, ఎస్‌హెచ్‌వో, కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్

ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ

● ఎమ్మెల్సీ సురభి వాణిదేవి
● కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లో విగ్రహావిష్కరణ


పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ వాణిదేవి

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): భారత ఆర్థిక సంస్కరణలకు పితామహుడు పీవీ నరసింహారావు అని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, దేశానికి ప్రధానమంత్రిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి కొనియాడారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్ పీవీఎన్ఆర్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పీవీ నరసింహారావు విగ్రహాన్ని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పీవీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు పీవీని పరిచయం చేసేందుకు వాకర్స్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. బహుభాషా కోవిదుడయిన పీవీ నరసింహారావును స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సన్యాసిరావు, శ్రీరామ్, ప్రసాద్, జగదీష్, అచ్యుతరామయ్య, సోమేష్, ఫణి, వెంకటరావు, పార్వతి, ఝాన్సీ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

● బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి

కూకట్‌పల్లి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బోనాల పండగను శాంతియుత వాతవరణంలో జరుపుకోవాలని బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి ప్రజలకు సూచించారు. బాలానగర్ సీఐ నరసింహరాజుతో కలిసి బోనాల ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులతో ఏసీపీ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో బోనాల ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. బాలానగర్‌లో జరిగే ఉత్సవాలకు పోలీసులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఉత్సవాలు నిర్వహించే ప్రతి ఒక్కరూ విధిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పుకార్లలపై ఉత్సవ కమిటీ జాగ్రత్తగా వ్యవహరించాలని ఏసీపీ సూచించారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా జగన్నాథుడి రథయాత్ర


ఎమ్మెల్యేకు దేవుని ఫొటోను అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు

చందానగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): చందానగర్‌లో జగన్నాథ రథయాత్ర శనివారం కనుల పండువగా సాగింది. ఇస్కాన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గంగారం ఆర్ఎస్ బ్రదర్స్ చౌరస్తాకు భక్తులు భారీగా చేరుకోగా అక్కడి నుంచి రథయాత్ర ప్రారంభమైంది. హరేకృష్ణ.. హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే అంటూ శ్రీకృష్ణుని నామస్మరణతో నృత్యాలు, కోలాటాలు అట్టహాసంగా కొనసాగాయి. నియోజకవర్గంలోని వివిధ కాలనీల భక్తులు పాల్గొన్నారు.

భెల్‌కాలనీ: బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీలోని రామాలయం ఆధ్వర్యంలో ఆదివారం జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం మంగళహారతి, జైపా, దర్శన హారతి, గురుపూజ, ఆధ్యాత్మిక గురూజీచే ప్రవచనం, సాయంత్రం కాలనీ వీధుల్లో రథయాత్ర ఉంటుందని వారు తెలిపారు.

తిరుమలలో కూచిపూడి నృత్యప్రదర్శన


నృత్య ప్రదర్శనలో చిన్నారులు

హైదర్‌నగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో హైదర్‌నగర్‌కు చెందిన చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. తిరుపతిలోని హిందూ ధర్మప్రచార పరిషత్ సౌజన్యంతో అన్నమాచార్య ఆర్ట్ అకాడమీ ఆస్థాన మండపంలో చిన్నారులు కూచిపూడి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో హైదర్‌నగర్‌కు చెందిన రుహని అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో చిన్నారులు నృత్యప్రదర్శనలో పాల్గొన్నారు. చిన్నారులు బిందు మాధవి, భావనలతో పాటు పలువురు చిన్నారులు నృత్యప్రదర్శన చూపరులను విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా నృత్య అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన మాట్లాడుతూ.. అకాడమీలో శిక్షణ తీసుకున్న చిన్నారులు టీటీడీ దేవస్థానం మండపంలో ప్రదర్శన ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

● పట్టించుకోని అధికారులు
● విద్యుత్ వృథాను అరికట్టాలని ప్రజల వేడుకోలు


ప్రకాశ్‌నగర్‌లో పట్టపగలే వెలుగుతున్న హైమాస్ లైట్లు

కూకట్‌పల్లి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వృథాను అరికట్టాలని ప్రభుత్వాలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదు. కూకట్‌పల్లి, మూసాపేటలోని పలు కాలనీల్లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిరంతరాయంగా...

కూకట్‌పల్లి డివిజన్‌లోని నల్లచెరువు నుంచి సాయిబాబానగర్ వెళ్లే దారిలో, వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వెళ్లే దారిలో ఉన్న హైమాస్ లైట్లు పట్టపగలే వెలుగుతున్నాయి. వీధిదీపాల నిర్వహణను జీహెచ్‌ఎంసీ వారు కాంట్రాక్టుకిచ్చారు. సదరు కాంట్రాక్టర్ సిబ్బందికి జీతాలు సరిగా ఇవ్వకపోవడంతో వారు డ్యూటీ బంద్ చేశారు. అప్పటి నుంచి వీధిదీపాల నిర్వహణను పట్టించుకునే వారు కరువయ్యారు. వీధి దీపాలు పాడయితే పరిస్థితి ఏంటని స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి వీధి దీపాలకు ఆన్‌ఆఫ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తాం

గతంలో వీధి దీపాల నిర్వహణను కాంట్రాక్టుకు ఇచ్చాం. ప్రస్తుతం కొద్ది రోజులుగా మేమే చూస్తున్నాం. చాలా కాలనీల్లో వీధి దీపాల సమస్యను పరిష్కరించాం. ప్రకాశ్‌నగర్, వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ సమీపంలో ఉన్న హైమాస్ లైట్లను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం.

- భద్రయ్య, విద్యుత్ నిర్వహణాధికారి

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 28, బెండకాయ 55, పచ్చిమిర్చి 35, బజ్జీమిర్చి 23, కాకరకాయ 38, బీరకాయ 32, క్యాబేజీ 18, బీన్స్ 85, క్యారెట్ 40, గోబిపువ్వు 30, దొండకాయ 32, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 60, ఆలుగడ్డ 25, కీర 23, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 28, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 24-30, మునగకాయలు 6-8, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 75, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


భవనాన్ని సీజ్ చేస్తున్న ఏసీపీ కరుణాకర్

కేపీహెచ్‌బీలో అక్రమ నిర్మాణం సీజ్

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ కరుణాకర్ అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 3లోని ఈడబ్ల్యూఎస్ 289లో జీహెచ్‌ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా భవనం నిర్మిస్తున్నారు. విషయం తెలుసుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులలు శనివారం సదరు భవనాన్ని సీజ్ చేశారు. సీజ్ చేసిన భవనాలను ఓపెన్ చేసినా, నిబంధనలు అతిక్రమించినా సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెడతామని ఏసీపీ కరుణాకర్ హెచ్చరించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.


వెల్‌నెస్ కో క్లినిక్‌ను ప్రారంభిస్తున్న పుల్లెల గోపీచంద్

వెల్‌నెస్ కో క్లినిక్ ప్రారంభం

రాయదుర్గం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో వెల్నెస్ కో తమ సరికొత్త క్లినిక్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్‌ను శనివారం బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతికంగా అధునాతన వెల్నెస్ థెరపీ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వ్యక్తులు వ్యక్తిగత ఆరోగ్యం, వెల్‌నెస్ లక్ష్యాలను చేరుకోవడంలో సహాపడటానికి తోడ్పడుతుందన్నారు. పుల్లెలల గోపీచందర్ అకాడమీతో భాగస్వామ్యం తమ ప్రయాణం మాత్రమే కాదని, దేశంలో ఆరోగ్య సంరక్షణ, వెల్నెస్ భవిష్యత్‌కు అత్యంత కీలకమైన క్షణమని ది వెల్నస్ కో సహ వ్యవస్థాపకుడు రిషబ్ జైన్ తెలిపారు. సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు ఆదివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి:
ఉదయం 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12, మధ్యాహ్నం 12:01&&
సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమ:
ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:
ఉదయం 07:20, 08:15, 10:05
సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు: ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు: సాయంత్రం 17:36


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

ఘనంగా హాథీరామ్‌బాబా జయంతి వేడుకలు

మియాపూర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): హాథీరామ్‌బాబా నిస్వార్థ సేవలకు ప్రసిద్ధి అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాలో జరిగిన హాథీరామ్‌బాబా జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ రవీందర్‌నాయక్, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తీర్థయాత్రలు చేస్తూ తిరుమలకు వచ్చిన హాథీరామ్ బాబా వెంకటేశ్వరస్వామి భక్తుడిగా మారారని, తిరుమలలో ఓ మఠాన్ని ఏర్పాటు చేసుకుని ఆధ్యాత్మిక భావాలతో ప్రజలను చైతన్యపరిచిన మహా వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జగన్‌నాయక్, ఎస్‌పీ నాయక్, గంగాధర్‌రావు, దామోదర్ రెడ్డి, గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు స్వామినాయక్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు

జూలై 9న సమ్మెను విజయవంతం చేయండి

మియాపూర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): జూలై 9న వామపక్షాలు నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం అన్నారు. శనివారం మియాపూర్‌లో సమ్మెకు సంబంధించిన అంశాలపై మున్సిపల్ కార్మికులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకై జూలై 9న దేశవ్యాప్త సమ్మె చేస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో ఆషాఢ మాసం పూజలు ప్రారంభం

ఖైల్‌కాలనీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ శివారు ప్రాంత ప్రజలచే గ్రామదేవతగా నిత్యపూజలందుకుంటున్న పెద్దమ్మతల్లి దేవాలయంలో ఆషాడం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆషాఢమాసంలో నెలరోజుల పాటు పెద్దమ్మ తల్లికి నిత్యపూజలు, అభిషేకాలు, బోనాల ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుండడంతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అభిషేకం, అర్చన, విశేష దీపాలంకరణ, సహస్రనామార్చనలు జరగగా కార్మికులు, కాలనీవాసులు పాల్గొని అమ్మవారిని కొలిచారు. దేవాలయ కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.


విశేష అలంకరణలో పెద్దమ్మతల్లి


ప్రశాంత్‌నగర్‌లో అధ్వానంగా ఉన్న రోడ్డు

గుంతల రోడ్డుతో అవస్థలు

మియాపూర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మియాపూర్ జాతీయ రహదారి (65) నుంచి ప్రశాంత్‌నగర్ వరకు గల రోడ్డు గుంతలతో అధ్వానంగా మారింది. ఈ రహదారి పక్కనే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మియాపూర్ పోలీస్‌స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లతో పాటు పలు కల్యాణ మండపాలు ఉన్నాయి. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్న ఈ రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయంగా మారింది. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

నేడు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

ఖైల్‌కాలనీ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): అఖిల బ్రాహ్మణ సమాజాభివృద్ధి సంస్థ బీహెచ్‌ఈఎల్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సంఘం సమావేశం, వధూవరుల వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నామని భెల్ శాఖ అధ్యక్షుడు ఎంవీ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి జీవీఎస్ మూర్తి తెలిపారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని సంక్షేమ భవనంలో కార్యవర్గ సమావేశం, అనంతరం వివాహ వేదిక జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు వివిధ కార్యక్రమాలు, 36వ వివాహ పరిచయ వేదిక జరుగుతాయన్నారు. పాల్గొన దలచిన తల్లితండ్రులు 9490167878, 9440360089 నంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.


కార్మికులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

జీహెచ్‌ఎంసీ కార్మికులకు వైద్య పరీక్షలు

గచ్చిబౌలి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో శనివారం ఉద్యోగులు, కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోనల్ కమిషనర్ హేమంత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. కార్మికులు తమ విధుల్లో భాగంగా చాలా కష్టపడతారని, వర్షాకాలంలో వారికి వైద్యసేవలు చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఉపకమిషనర్ ప్రశాంతి, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ వలయం.. నిత్య నరకం

కైత్లాపూర్ ఆర్వోబీపై పెరుగుతోన్న ట్రాఫిక్ రద్దీ

- అలంకారప్రాయంగా మారిన సిగ్నల్స్
- పట్టించుకోని అధికారులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కైత్లాపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ)పై ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. ఐటీ కారిడార్‌కు వెళ్లే వారికి ట్రాఫిక్ సమస్యను తగ్గించాలని కైత్లాపూర్ వద్ద ఆర్వోబీని నిర్మించారు. మూడేళ్ల క్రితం అప్పటి మంత్రి కేటీఆర్ కైత్లాపూర్ ఆర్వోబీని ప్రారంభించారు. రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీతో అక్కడి ఫ్లైఓవర్‌పైనా ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తుతోంది. కైత్లాపూర్ ఆర్వోబీకి వెళ్లే ముందు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయగా.. కేవలం నెల రోజుల్లోనే వాటిని మూసివేశారు. దీంతో ఆ ప్రాంతంలో రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందులకు తప్పడం లేదు.

కొద్ది రోజుల్లోనే ట్రాఫిక్ రద్దీ..

కైత్లాపూర్ ఆర్వోబీని ప్రారంభించిన తర్వాత పెద్దగా ట్రాఫిక్ రద్దీ లేకపోవడంతో పోలీసులు సిగ్నల్స్ తొలగించి యూటర్న్ ఏర్పాటు చేశారు. మూసాపేట, కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల నుంచి ఐటీ కారిడార్, జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్ పరిసర ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారు ఇదే మార్గాన్ని ఎంచుకున్నారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ పరిసర ప్రాంతాలతో పాటు గాజులరామారం, జగద్గిరిగుట్ట, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులకు సైతం ఈ మార్గం అనుకూలంగా ఉంది. దీంతో కొద్ది రోజుల్లోనే ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. పొరపాటున ఏదైనా వాహనం ఆర్వోబీపై నిలిచిపోతే దాని వెనుక పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవాల్సిన పరిస్థితి ఉంది. 2-3 నిమిషాల్లో ఫ్లైఓవర్ దిగాల్సిన వాహనాలకు 30-45 నిమిషాల సమయం పడుతోంది. దీనికి తోడు సిగ్నల్స్ లేకపోవడంతో చౌరస్తాలో ట్రాఫిక్, రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. భారీ వాహనాలు వచ్చినప్పుడు మరింత ట్రాఫిక్ జామ్ అవుతోంది.



టూవీలర్స్‌తో నిండిపోతున్న ఫుట్‌పాత్‌లు..

మూసాపేట్ వైపు నుంచి కేపీహెచ్‌బీ వైపు వచ్చే వాహనాలను నిలువరించే పరిస్థితి లేదు. దీంతో ఆర్వోబీపై నుంచి కేపీహెచ్‌బీ, మూసాపేట్‌వైపు వెళ్లే వాహనాలన్నీ లెఫ్ట్ వైపు చేరుకోవడంతో అక్కడ నుంచి బయటపడడం మరింత ఇబ్బందిగా మారింది. అదేవిధంగా కేపీహెచ్‌బీ 15వ ఫేజ్‌లోని గల్లీల నుంచి కార్లు, బైక్‌లు మెయిన్‌రోడ్డుకు వచ్చేందుకు ఉన్న అన్ని మార్గాలు ఉదయం, సాయంత్రం సమయాల్లో రద్దీగా మారుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో నివసించే వారు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. రద్దీ వల్ల ఫుట్‌పాట్‌లు సైతం టూవీలర్స్‌తో నిండిపోతున్నాయి. దీంతో పాదాచారులు ఆ ప్రాంతంలో నడవడం ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కైత్లాపూర్ ఆర్వోబీ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రారంభించాలని వాహనదారులు కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులను కోరుతున్నారు.


కైత్లాపూర్ ఆర్వోబీపై ట్రాఫిక్ రద్దీ

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటాం

సిగ్నల్స్ ఆన్ చేయడం వల్ల రెండు వైపులా వాహనాలు నిలిచిపోతున్నాయి. యూటర్న్‌ల వల్ల సాఫీగా వెళ్తున్నాయి. అయితే వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం పరిగణలోకి తీసుకుంటాం. సిగ్నల్స్ ఓపెన్ చేసి చూస్తాం. ఏది అనుకూలంగా ఉంటే దాన్ని వినియోగించే ప్రయత్నం చేస్తాం. నిత్యం ఎస్ఐ పర్యవేక్షణలో ట్రాఫిక్ కంట్రోల్‌కు చర్యలు తీసుకుంటున్నాం.

- ముత్తుయాదవ్, ఎస్‌హెచ్‌వో, కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్

కనుల పండువగా జగన్నాథుడి రథయాత్ర

చందానగర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): చందానగర్‌లో జగన్నాథ రథయాత్ర శనివారం కనుల పండువగా సాగింది. ఇస్కాన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివిధ కాలనీల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం గంగారం ఆర్‌ఎస్ బ్రదర్స్ చౌరస్తాకు భక్తులు భారీగా చేరుకోగా అక్కడి నుంచి రథయాత్ర ప్రారంభమైంది.హరే కృష్ణ.. హరే కృష్ణ కృష్ణకృష్ణ హరేహరే అంటూ శ్రీకృష్ణుని నామస్మరణతో నృత్యాలు, కోలాటాలు అట్టహాసంగా కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరై పూజలు చేశారు.


ఎమ్మెల్యే గాంధీకి దేవుడి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు

నేడు ఎంఐజీకాలనీలో రథయాత్ర

ఖైల్‌కాలనీ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీలోని రామాలయం ఆధ్వర్యంలో ఆదివారం జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఏడాదికాలంగా అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం రామాలయంలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ఆధ్యాత్మిక భావాలను పెంపొందిస్తుండగా రథయాత్రతో కృష్ణతత్వాన్ని బోధించేందుకు యాత్రలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రామాలయంలో విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం మంగళహారతి, జైపా, దర్శన హారతి, గురుపూజ, ఆధ్యాత్మిక గురూజీచే ప్రవచనం జరుగుతాయి. సాయంత్రం కాలనీ వీధుల్లో రథయాత్ర ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు సూచించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

చందానగర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని చందానగర్ కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని కేఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వద్దని, నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. రోడ్డు నిర్మాణ సమయంలో నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆమె సూచించారు.


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రియాంక

ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

హైదర్‌నగర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని న్యాయవాది వీరమల్ల కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ప్రియాంక విచ్చేసి మాదకద్రవ్యాల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశనుంచే క్రమశిక్షణ కలిగిన జీవితం అలవర్చుకోవాలని, ఆ విధంగా ఉన్నప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు నటరాజ్, అనిల్ వైద్య, శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు రాధా, పద్మజ, విద్యార్థులు, ఎస్సై అప్పారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


వెల్నెస్ కో క్లినిక్‌ను ప్రారంభిస్తున్న పుల్లెల గోపీచంద్

పుల్లెల గోపీచంద్ అకాడమీలో వెల్నెస్ కో క్లినిక్ ప్రారంభం

రాయదుర్గం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో వెల్నెస్ కో తమ సరికొత్త క్లినిక్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్‌ను శనివారం బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతికంగా అధునాతన వెల్నెస్ థెరపీ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వ్యక్తులు వ్యక్తిగత ఆరోగ్యం, వెల్‌నెస్ లక్ష్యాలను చేరుకోవడంలో సహాపడటానికి తోడ్పడుతుందన్నారు. పుల్లెలల గోపీచందర్ అకాడమీతో భాగస్వామ్యం తమ ప్రయాణం మాత్రమే కాదని, దేశంలో ఆరోగ్య సంరక్షణ, వెల్నెస్ భవిష్యత్‌కు అత్యంత కీలకమైన క్షణమని ది వెల్నెస్ కో సహ వ్యవస్థాపకుడు రిషబ్ జైన్ తెలిపారు. కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ

- ఎమ్మెల్సీ సురభి వాణిదేవి
- కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లో విగ్రహావిష్కరణ

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): భారత ఆర్థిక సంస్కరణలకు పితామహుడు పీవీ నరసింహారావు అని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, దేశానికి ప్రధానమంత్రిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి కొనియాడారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్ పీవీఎన్‌ఆర్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పీవీ నరసింహారావు విగ్రహాన్ని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహం ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు పీవీని పరిచయం చేసేందుకు వాకర్స్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. బహుభాషా కోవిదుడయిన పీవీ నరసింహారావును స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సన్యాసిరావు, శ్రీరామ్, ప్రసాద్, జగదీష్, అచ్యుతరామయ్య, సోమేష్, ఫణి, వెంకటరావు, పార్వతి, ఝాన్సీ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.


పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ వాణిదేవి

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గచ్చిబౌలి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమలు కుట్టకుండా చూసుకుంటే వ్యాధులు దరిచేరవని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా పాఠశాలల్లో సభలు ఏర్పాటు చేసి విద్యార్థులను చైతన్యవంతులను చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు సైతం తమకు సహకరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.

కలెక్టర్ హరిచందనను కలిసిన కార్పొరేటర్

ఖైల్‌కాలనీ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన దాసరి హరిచందనను భారతీనగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో డివిజన్ ప్రజలకు అందించిన సహకారం, కేటాయించిన నిధులు, చేపట్టిన పనుల వల్ల జరిగిన అభివృద్ధికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణ అభివృద్ధిలో హరిచందన చూపిన చొరవను అభినందించారు.


కలెక్టర్ హరిచందనతో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

తిరుమలలో హైదర్‌నగర్ చిన్నారుల కూచిపూడి నృత్యప్రదర్శన

హైదర్‌నగర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శనలో భాగంగా హైదర్‌నగర్‌కు చెందిన చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. తిరుపతిలోని హిందూ ధర్మప్రచార పరిషత్ సౌజన్యంతో అన్నమాచార్య ఆర్ట్ అకాడమీ ఆస్థాన మండపంలో చిన్నారులు కూచిపూడి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో హైదర్‌నగర్‌కు చెందిన రుహని అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో చిన్నారులు నృత్యప్రదర్శనలో పాల్గొన్నారు. చిన్నారులు బిందు మాధవి, భావనలతో పాటు పలువురు చిన్నారులు నృత్యప్రదర్శన చూపరులను విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా నృత్య అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన మాట్లాడుతూ.. అకాడమీలో శిక్షణ తీసుకున్న చిన్నారులు టీటీడీ దేవస్థానం మండపంలో ప్రదర్శన ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.


నృత్యప్రదర్శన చేసిన చిన్నారులు

ఆర్థిక వ్యవస్థను బలహీనపర్చేందుకే ఉగ్రదాడులు

హైదరాబాద్ సిటీ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): భారత ఆర్థిక వ్యవస్థను బలహీన పర్చేందుకు ఉగ్రదాడుల పేరుతో పలు దేశాలు ప్రయత్నిస్తున్నాయని రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వి.సి.దేశ్‌పాండే అన్నారు. హఫీజ్‌పేటలో అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ (ఆస్కా) మహేంద్ర అశ్విత గృహసముదాయంలో శనివారం మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా "ఉగ్రవాదం-జాతీయ భద్రత" అంశంపై విశ్రాంత డిప్యూటీ కమిషనర్ ప్రసంగించారు. ఉగ్రవాదం పుట్టుక, పహల్గామ్ దాడి ఆపరేషన్ సిందూర్ అంశాలతో జమ్ముకాశ్మీర్‌తో పాటు పలు ప్రాంతాలపై ఉగ్రదాడుల అంశాలపై వివరించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగో స్థానంలో ఉన్న భారతదేశాన్ని బలహీనపరిచే ప్రక్రియలో భాగంగా నిరాశపూరిత ధోరణిలో ఉన్న పాకిస్తాన్, ఇతర దేశాలు చేస్తున్న ప్రయత్నాల గురించి చెప్పారు. కార్యక్రమంలో ఆస్కా అధ్యక్షుడు ఎన్.పాపారావు, సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వీసీ దేశ్‌పాండే



బోర్‌వెల్ పనులను ప్రారంభిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి తదితరులు

శ్మశాన వాటికలో బోర్‌వెల్ పనులు ప్రారంభం

నిజాంపేట్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ 21వ డివిజన్ సాయినగర్‌లోని శ్మశాన వాటికలో బోర్‌వెల్ పనులను శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ప్రారంభించారు. శ్మశాన వాటికలో నీరు లేక దహన సంస్కారాల కోసం వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారని సాయినగర్‌వాసులు గతంలో హన్మంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీంతో ఆయన మున్సిపల్ అధికారులతో మాట్లాడి నూతన బోర్‌వెల్, సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించారు. కాగా, బోర్‌వెల్ పనులను ప్రారంభించిన హన్మంత్‌రెడ్డిని కాలనీవాసులు శాలువాతో సన్మానించి, ధన్యావాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, సెక్రటరీ జీవన్‌రెడ్డి, ఓబీసీసెల్ కన్వీనర్ షేక్ బిక్షన్‌షా, మల్లికార్జున్, ప్రవీన్, నిర్మల, యాదమ్మ, అంజలి, చంద్రకళ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కౌసల్య కాలనీలో :

బాచుపల్లిలోని కౌసల్య కాలనీ చిల్డ్రన్స్ పార్కులో నీటి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నామని కొద్ది రోజుల క్రితం కాలనీవాసులు హన్మంత్ రెడ్డిని కలిసి వివరించారు. ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడిన బోర్ వెల్ మంజూరు చేయించి, తన సొంత ఖర్చులతో 1000 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయించారు. శనివారం ఆ ట్యాంక్ నుంచి నీటిని విడుదల చేశారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు హన్మంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



శ్రీశైలంగౌడ్‌ను సత్కరిస్తున్న జోప్లా పరిశ్రమ కార్మికులు

కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మల్లాపూర్ జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ శనివారం జోప్లా ఇండస్ట్రీని సందర్శించారు. పరిశ్రమలోని కార్మికుల సమస్యలపై కంపెనీ ఎండీతో చర్చించారు. అనంతరం ఆయన కార్మికులతో కలిసి ఐఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ అగ్రిమెంట్, ఉద్యోగల ఇంక్రిమెంట్ తదితర సమస్యల పరిష్కారం కోసం కంపెనీ ఎండీ శ్రీనివాస్‌తో చర్చించామని శ్రీశైలంగౌడ్ తెలిపారు. కార్మికులు, కర్షకుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి అభివృద్ధికి దోహదపడతానన్నారు. కార్మికుల యూనియన్ ప్రెసిడెంట్‌గా శ్రీశైలంగౌడ్ తమకు ఎల్లపుడూ అండగా ఉంటారని జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ చంద్రమౌళిగౌడ్, వైస్ ప్రెసిడెంట్ వీఎన్ మూర్తి, ప్రవీణ్, ట్రెజరర్ బాలకృష్ణ, జాయింట్ సెక్రెటరీ బాబు కుమార్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు



మార్కండేయనగర్‌లోని రేషన్ షాపు వద్ద జనం క్యూ

3నెలల బియ్యానికి రెండు రోజులే గడువు !

- రేషన్ షాపుల వద్ద లబ్ధిదారుల క్యూ

షాపూర్‌నగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం పంపిణీ గడువు మరో రెండు రోజులతో ముగియనుండటంతో లబ్ధిదారులు రేషన్ కోసం దుకాణాల ముందు బారులు తీరుతున్నారు. మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో నెల రోజులుగా డీలర్లు ఎంతో శ్రమించి పంపిణీ చేస్తున్నారు. మూడు రోజులు బియ్యం ఇచ్చిన తర్వాత అయిపోయాయని చెప్పడంతో కొందరు బయోమెట్రిక్ మెషీన్‌పై వేలిముద్రలు వేసి వెళ్లిపోగా, ఇంకొందరు సగం రేషన్ తీసుకొని వెళ్లివారు ఉన్నారు. బియ్యం పంపిణీ గడువు ముగుస్తుండటంతో వీరంతా రేషన్ షాపుల వద్ద క్యూ కడుతున్నారు. అయినా జనాల్లో నమ్మకం లేక షాపుల వద్దే బారులు తీరుతున్నారు. ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో మరి అందరికీ మూడునెలల బియ్యం అందుతాయో లేదో చూడాలి మరి.



ప్రారంభానికి నోచుకోని కొంపల్లి ఎక్సైజ్ కార్యాలయం

రెండోసారీ రద్దయిన కొంపల్లి ఎక్సైజ్ ఆఫీస్ ప్రారంభోత్సవం

పేట్‌బషీరాబాద్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి ఎక్సైజ్ కార్యాలయం ప్రారంభోత్సవం రెండోసారి కూడా రద్దయింది. కుత్బుల్లాపూర్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో కొంపల్లి ఎక్సైజ్ ఆఫీసును శనివారం ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే, ఏమైందో కానీ రెండోసారి కూడా ప్రారంభోత్సవం నిలిచిపోయింది. ఏప్రిల్ మొదటి వారంలో కొంపల్లి ఎక్సైజ్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం కాగా, జూన్ 28న ప్రారంభించుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అన్ని ఏర్పాటు చేసుకోగా, కార్యాయాన్ని ప్రారంభించవద్దని ఆదేశాలు రావడంతో అధికారులు అవాక్కయ్యారు.

ఈతను పాఠ్యాంశంగా చేర్చాలి

- పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్



షాపూర్‌నగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఈతను విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలని సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముది రాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూరారంలోని తన కార్యాయలంలో ఆయన మాట్లాడుతూ, ఈత రాక ప్రతి ఏటా రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1000 నుంచి 1500 మంది విద్యార్థులు మృత్యువాత పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే తాను గత కొన్నేళ్లుగా జిల్లా కలెక్టర్ల నుంచి ముఖ్యమంత్రుల వరకు ఈతను పాఠ్యాంశంగా చేర్చాలని వినతి పత్రాలు సమర్పించినా ఏ ఒక్కరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈతను పాఠ్యాంశంలో చేర్చి, ఈత వచ్చిన వారికి రెండు మార్కులు కలిపేలా చర్యలు తీసుకోవాలని, అలాగే, ఇంటి ఆవరణల్లో ఇంకుడు గుంత ఉన్న వారికి రెండు మార్కులు కేటాయించి విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు.



పార్కు చుట్టూ ప్రహరీ నిర్మిస్తున్న హైడ్రా అధికారులు



పార్కు స్థలంలో బోర్డును ఏర్పాటు చేస్తున్న హైడ్రా సిబ్బంది

రుక్మిణి ఎస్టేట్స్ పార్కులో

అక్రమ నిర్మాణాల కూల్చివేత

- 'ఆంధ్రజ్యోతి' కథనం, స్థానికుల ఫిర్యాదుకు స్పందించిన హైడ్రా
- హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్/పేట్‌బషీరాబాద్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్స్‌లో పార్కు స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని, 'ఆహ్లాద స్థలం.. హారతి కర్పూరం' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి జూన్ 8వ తేదీన ప్రచురించిన కథనానికి హైడ్రా అధికారులు స్పందించారు. సర్వే నంబరు 214, 218ల్లో రెండు దశాబ్దాల క్రితం రుక్మిణి ఎస్టేట్స్ ఆవిర్భవించింది. కాలనీవాసుల సౌకర్యార్థం మూడు పార్కులకు స్థలాన్ని కేటాయించారు. అయితే, రెండు సర్వే నెంబర్ల సరిహద్దులోని సుమారు 1200 గజాల పార్కు స్థలం తమదేనంటూ కొందరు నాలుగేళ్ల క్రితం నిర్మాణాలను చేపట్టగా మున్సిపల్ అధికారులు అడ్డుకున్నారు.

- తాజాగా, శుక్రవారం ఉదయం అదే స్థలంలో నిర్మాణాలను చేపడుతుండగా కుత్బుల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ నర్సింహ పనులను నిలిపివేయించి వెళ్లగా, సాయంత్రం మళ్లీ అక్కడే నిర్మాణాలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో స్థానికులు, బీజేపీ నాయకులు సహకారంతో మధ్యాహ్నం మున్సిపల్ అధికారులు, హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు ఫోన్ చేసి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ఆదేశించారు.
- హైడ్రా అధికారులు, మున్సిపల్ సిబ్బంది శుక్రవారం రాత్రి అక్రమ నిర్మాణాలను కూల్చి వేసి ప్రహరీ నిర్మించారు. శనివారం ఉదయం వాకింగ్ కోసమ అక్కడికి వచ్చిన కాలనీ వాసులు ప్రహరీ గోడను చూసి సంతోషం వ్యక్తం చేశారు. థ్యాంక్యూ హైడ్రా అంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఫిర్యాదు చేసిన మూడు గంటల్లోనే తమ కాలనీ సమస్యను పరిష్కరించిన రంగనాథ్‌కు ధన్యవాదులు తెలిపారు.

ఎమర్జెన్సీ ఓ చీకటి అధ్యాయం

- ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

నిజాంపేట్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : ఎమర్జెన్సీ భారత ప్రజా స్వామ్య చరిత్రలో ఒక చీకటి అధ్యాయమని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. 1975లో భారత దేశంలో విధించిన ఎమర్జెన్సీకి 50 ఏళ్ల పూర్తియైన సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి గార్డెన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, గోషామహల్ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి హాజరయ్యారు. ముందుగా కొండా విశ్వేశ్వరెడ్డి మాట్లాడుతూ, ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్యానికి ఎదురైన సవాళ్లను గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని, మౌలిక హక్కులను కాపాడే బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందన్నారు. ఎమర్జెన్సీ కాలంలో దేశం ఎదుర్కొన్న తీవ్ర పరిణామాలను, ప్రజా స్వామ్య వ్యవస్థలపై జరిగిన దాడి, మీడియా స్వేచ్ఛపై విధించిన ఆంక్షలను సవివరంగా వివరించారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ ప్రతిపక్ష నేతలతో పాటు లక్షలాది మంది అమాయకులను జైళ్లకు నెట్టిన దుర్మార్గ పాలను భవిష్యత్ తరలా కోసం గుర్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు శిల్పారెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు యగ్నేశ్వర్, గిరివర్ధన్‌రెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి శివరాత్రి దామోదర్, నందనం దివాకర్, బాచుపల్లి బీజేపీ అధ్యక్షుడు ప్రసాద్ రాజు, నరేంద్ర చౌదరి, భిక్షపతి యాదవ్, దుండిగల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రియాంక

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- న్యాయమూర్తి ప్రియాంక

హైదర్‌నగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ప్రియాంక విద్యార్థులకు సూచించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును న్యాయవాది వీరమల్ల కేశవరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి ప్రియాంక మాట్లాడుతూ, విద్యార్థి దశనుంచే క్రమశిక్షణ కలిగిన జీవితం అలవర్చుకోవాలని, ఆ విధంగా ఉన్నప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని అన్నారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు నటరాజ్, అనిల్, శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు రాధ, పద్మజ, ఎస్ఐ అప్పారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అంగన్‌వాడీ విద్యార్థులకు కుర్చీలు అందజేసిన కార్పొరేటర్ జగన్

పేద విద్యార్థులను ఆదుకోవాలి

జీడిమెట్ల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులను ఆదుకోవడానికి ప్రతి ఒక్క రూ ముందుకు రావాలని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్ప కూన మహాలక్ష్మినగర్‌లోని సంసంస్కృతి పాఠశాల యాజమాన్యం అంగన్‌వాడీ విద్యార్థులకు కుర్చీలను సమకూర్చింది. .పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్‌లు పిల్లలకు కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ, పేద పిల్లలు చదివే అంగన్‌వాడీలకు ఆసరాగా నిలవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలరాజు, స్థానిక నాయకులు మహంకాళి, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, ప్రభాకర్, శ్రీనివాస్, రాధిక, జరీనా, అరుణ, విజయలక్ష్మీ పాల్గొన్నారు.



ఓ ఇంటి గోడ, తీగల ఆధారంగా నిలబడ్డ స్తంభం



తెగిపోయిన సపోర్టింగ్ తీగలను స్తంభం మొదట్లో కట్టిన దృశ్యం



తీగల కింద ఏపుగా పెరిగిన చెట్టు

పొంచి ఉన్న విద్యుత్ ముప్పు!

- స్తంభాలకు ఇంటి గోడ, తీగలే ఆధారం
- పెరిగిన చెట్లతో తరచూ మెరుపులు

కుత్బుల్లాపూర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి అయ్యప్ప కాలనీలో విద్యుత్ తీగలు, స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. కాలనీ రోడ్ నెంబర్ 10 ప్రారంభంలో ఉన్న స్తంభం పక్కకు ఒరిగి ఇంటిపై కూలేందుకు సిద్ధంగా ఉంది. దానికున్న సపోర్టింగ్ వైర్ తెగిపోవడంతో కేవలం తీగలపై ఆధారపడి నిలబడిందని స్థానికులు తెలిపారు. కాలనీలో ఫారెస్ట్ ప్రహరీ పక్క నుంచి గంగస్థాన్ వెళ్లే రోడ్డు మసీదు పక్కన గల వైర్ల కింద ఏపుగా చెట్టు పెరిగి తీగలకు చుట్టుకుంది. గాలి వీచినప్పుడల్లా షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మెరుపులు వస్తున్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లకు సమీపంలోనే తీగలున్నాయని, ఈ లైన్‌ను అక్కడి నుంచి తొలగించి రోడ్డుకు అటువైపు ఉన్న ఫారెస్ట్ ప్రహరీ గోడ వైపున నాటిస్తే ప్రమాదాలు జరగవని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



దొంగలను, స్వాధీనం చేసుకున్న బైక్‌లను మీడియాకు చూపిస్తున్న ఏసీపీ శంకర్‌రెడ్డి, ఇతర పోలీసు అధికారులు

నలుగురు బైక్ దొంగల అరెస్టు

- 11 ద్విచక్ర వాహనాల స్వాధీనం

గాజులరామారం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న నలుగురిని సూరారం, దుండిగల్ పోలీసులు అరెస్టు చేశారు. వారినుంచి 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం సూరారం పోలీస్ స్టేషన్ ఆవరణలో దుండిగల్, సూరారం సీఐలు భరత్ కుమార్, సతీష్, డీఐ సతీష్‌తో కలిసి మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్‌కు చెందిన దుంది రాజు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగి. ఇతడికి అన్నారంకు చెందిన సూర్యవంశీ విజయ్‌కుమార్ సూరారంలో పరిచయమయ్యారు. గాజులరామారం దేవేందర్‌నగర్‌కు చెందిన సాయి, దుండిగల్‌కు చెందిన కొర్ల రవిలు ఓ ప్రైవేట్ పరిశ్రమలో పని చేస్తున్నారు. నలుగురికీ మద్యం తాగే చోట పరిచయమైంది. చాలీ చాలని సంపాద తమ అవసరాలకు సరిపోకపోవడంతో ఇళ్లు, ఆస్పత్రులు ముందు పార్కింగ్ చేసిన బైక్‌లను ఎత్తుకెళ్లి విక్రయిస్తున్నారు. ఈ విధంగా వచ్చిన నగదును అందరూ పంచుకొని జల్సాలకు ఖర్చు చేసుకుంటున్నారు. చోరీకి గురైన వాహనదారుల ఫిర్యాదు మేరకు సూరారం, దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు గండిమైసమ్మ పరిసరాల్లో వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులకు ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వెళ్తున్న విజయ్ కుమార్ కనిపించాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా రాజు, సాయి, రవిలతో కలిసి చోరీలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. క్రైమ్ సిబ్బంది వారిని కూడా అదుపులోకి తీసుకొని సూరారం పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. నిందితుల్లో విజయ్‌కుమార్ పాత నేరస్తుడని, ఇతడిపై సూరారం పీఎస్ పరిధిలో -3, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో-4, సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో-3, మాదాపూర్ పీఎస్ పరిధిలో-1.. మొత్తం 11 ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్లు పోలీసుల విచారణ లో వెల్లడించారు. ముగ్గురు దొంగలను రిమాండ్‌కు తరలించామని శంకర్‌రెడ్డి తెలిపారు.

బస్సు ఢీకొని ఇద్దరు యువకులకు గాయాలు



గాయపడ్డ యువకుడిని ఆసుపత్రికి తరలించిన సీఐ గడ్డం మల్లేష్

జీడిమెట్ల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పరీక్షలు రాసేందుకు వెళ్తున్న ఇద్దరు విద్యార్థులు ముందుగా దేవుడి దర్శనం చేసుకుందామని బైక్‌పై బయలుదేరగా మార్గం మధ్యలో ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఎదుట శనివారం ఈ ప్రమాదం జరిగింది. రక్తపు మడుగులో పడి ఉన్న ఇద్దరినీ జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయస్థితి నుంచి బయటపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. గాజులరామారం వివేకానందనగర్‌కు చెందిన మదియప్ప కుమారుడు శివశాంత్ (19), అదే ప్రాంతానికి చెందిన నర్సింగరావు కుమారుడు భానుకిరణ్(22)లు స్నేహితులు. శివశాంత్ ఇంటర్, భానుకిరణ్ బీటెక్ చదువుతున్నారు. పరీక్షలు ఉండటంతో శనివారం ఉదయం హెచ్ఎంటీ కాలనీలోని ఆలయానికి బయలుదేరారు. మార్గం మధ్యలో పోలీస్‌స్టేషన్ ఎదుట మూలమలుపు వద్ద బైక్‌ను తిప్పుతుండగా ఆర్టీసీ బస్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ వాణిదేవి

ఆర్థిక సంస్కరణలకు పితామహుడు పీవీ

- ఎమ్మెల్సీ సురభి వాణిదేవి

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): భారత ఆర్థిక సంస్కరణలకు పితామహుడు పీవీ నరసింహారావు అని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, దేశానికి ప్రధానమంత్రిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి కొనియాడారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్ పీవీఎన్ఆర్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పీవీ నరసింహారావు విగ్రహాన్ని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పీవీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు పీవీని పరిచయం చేసేందుకు వాకర్స్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. బహుభాషా కోవిదుడయిన పీవీ నరసింహారావును స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సన్యాసిరావు, శ్రీరామ్, ప్రసాద్, జగదీష్, అచ్యుతరామయ్య, సోమేష్, ఫణి, వెంకటరావు, పార్వతి, ఝాన్సీ, గాయత్రి పాల్గొన్నారు.

బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి

కూకట్‌పల్లి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బోనాల పండగను శాంతియుత వాతవరణంలో జరుపుకోవాలని బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి ప్రజలకు సూచించారు. బాలానగర్ సీఐ నరసింహరాజుతో కలిసి బోనాల ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులతో ఏసీపీ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో బోనాల ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. బాలానగర్‌లో జరిగే ఉత్సవాలకు పోలీసులు పూర్తి సహకారం అందిస్తారన్నారు. ఉత్సవాలు నిర్వహించే ప్రతి ఒక్కరూ విధిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

టిప్పర్ ఢీకొని విరిగిన విద్యుత్ స్తంభం



టిప్పర్ ఢీకొనగా తీగల ఆధారంతో నిలిచి ఉన్న స్తంభం

కుత్బుల్లాపూర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లోని గణేశ్ మెడికల్ షాపు సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించకుండా మున్సిపల్ అధికారులు సీసీ రోడ్డు వేయించారు. శనివారం వేగంగా దూసుకొచ్చిన ఓ టిప్పర్ ఆ స్తంభాన్ని ఢీకొట్టడంతో పూర్తిగా విరిగిపోయి తీగల ఆధారంగా నిలబడింది. సంబంధిత విభాగం అధికారులు వెంటనే స్పందించి విరిగిపోయిన స్తంభాన్ని తొలగించాలని, కొత్త స్తంభాన్ని రోడ్డు మీద కాకుండా పక్కకు నాటించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.